ఆంధ్రజ్యోతి

... Mr. Ed Royce, Congressman, CA & Mrs. Mary Royce, Corporate V.P, Lucent Technologies.



Make AndhraJyothy as your homepage
DISCOVER Travel.com టోల్ ఫ్రీ నెంబర్లు : Discover the world, Discover the Difference
... Mr. Ed Royce, Congressman, CA & Mrs. Mary Royce, Corporate V.P, Lucent Technologies.
shaadi.com Join Now! The World's Largest Matrimonial Service!
Would you rather leave the most important decision in your life to chance or take matters into your hands? REGISTER FREE Bharat Matrimony.com

## వైభవంగా బోస్టన్‌లో సంక్రాంతి సంబరాలు



బోస్టన్, జనవరి 22: తెలుగుదనానికి ప్రతీక సంక్రాంతి. బోస్టన్, పరిసర ప్రాంతాలలో ఉన్న తెలుగువారంతా ఇటీవల ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి సంబరాలు అంటే చిన్నపిల్లలకు, యువతకు ఉత్సాహం పెల్లుబుకుతుంది. బోస్టన్ పరిసరప్రాంతాల తెలుగుసంఘం (టీఎజీబీ) అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బోస్టన్ లోని ఔత్సాహిక కళాకారులతోపాటు, పిల్లలు ముఖ్య భూమిక వహించడం విశేషం. బొమ్మలకొలువు, పోస్టర్ల ప్రదర్శనతో తెలుగుదనం ఉట్టిపడింది. సంక్రాంతి పండుగవాతావరణం వచ్చేసింది. టీఎజీబీ అధ్యక్షులు శ్రీనివాస్ కొకి సంక్రాంతి ఉత్సవాలకు విచ్చేసినవారికి స్వాగతం పలుకుతూ ఈ ఏడాది టీఎజీబీ రజతోత్సవ సంవత్సరం అని, లాభాపేక్షలేని సంస్థగా ఇది గుర్తింపు పొందిందని వివరించారు.



యువతరం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఓ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వివరించారు. భోగిపళ్ళ కార్యక్రమంతో సంబరాలు మొదలయ్యాయి. దాదాపు 250 మంది పిల్లలు, యువకులు సంగీత, నృత్య కార్యక్రమాలతోనూ, విచిత్రవేషధారణ, జానపద, సినీ పాటలకు అనుగుణంగా నృత్యాలు, నాటికలు, విచిత్రవేషధారణ వంటి కార్యక్రమాలతో అలరించారు. పిల్లలతో పాటు పెద్దలు పోటీపడి కార్యక్రమాలు చేయడం విశేషం. మూస పోసిన తెలుగు సినిమా కథలపై పేరడీ హాస్యనాటిక కడుపుబ్బ నవ్వించింది. స్టాండ్ అప్ హాస్య గల్పిక, అంత్యాక్షరి కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

టీఎజీబీ కార్యవర్గం అధ్వర్యంలో జరిగిన ముగ్గులు, చిత్రకళల పోటీల విజేతలను న్యాయనిర్ణేతలు శ్రీమతి రజనీకోట, శ్రీమతి పద్మ గోవిందరావు ఎంపిక చేసారు. టీఎజీబీ మాజీ అధ్యక్షులు పోలవరపు బాబూరావు బహుమతులప్రదానం చేసారు. విందు భోజనంతో సంక్రాంతి సంబరాలు ముగిశాయి. పాత కొత్త సంస్కృతుల మేలుకలయికగా సంబరాలు ముగిశాయి.

ePaper New
డిస్కవర్ ట్రావెల్ డాట్ కామ్ Discover the World Discover the Difference
shaadi.com Join for FREE!
Add ఆంధ్రజ్యోతి in your site
మన ఎన్ఆర్ఐ

23-1-2007,మంగళవారం
శ్రీ వ్యయనామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం;
తిథి:
పంచమి రా. 9.52 తదుపరి షష్ఠి;
నక్షత్రం:
పూర్వాభాద్ర ఉ. 11.50 తదుపరి ఉత్తరాభాద్ర;
వర్జ్యం:
రా. 8.46 నుంచి 10.16 వరకు;
దుర్ముహూర్తం:
ఉ. 9.06 నుంచి 9.51 వరకు,
రా. 11.11 నుంచి 11.56 వరకు;
అమృతఘడియలు:
తె. 5.43 మొదలు;
రాహుకాలం:
మ. 3.00 నుంచి 4.30 వరకు;
సూర్యోదయం: 6.50;
సూర్యాస్తమయం: 6.06



ఆంధ్రజ్యోతి స్పెషల్స్
సకాలం
చలుకు-పలుకు
భరతవాక్యం
విదేశాంగం
ఇండియా గేట్
కళ
2007 CALENDAR
world Time

# ఆంధ్రజ్యోతి



... Mr. Ed Royce, Congressman, CA & Mrs. Mary Royce, Corporate V.P, Lucent Technologies.




High Value Contracts & Tenders in India




Play FREE amazing online games
onlinerealgames.com
Join Now - It's Free

## విజయనగరంలో ప్రారంభమైన కాంగ్రెస్ మార్కు బ్లాక్‌మెయిల్ రాజకీయం

హైదరాబాద్, జనవరి ౨౨: ఒక కుటుంబానికి ఎన్ని పదవులు కావాలి? రాష్ట్రంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన కీలకమైన ప్రశ్న ఇది. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ పదవిచుట్టూ రగులుతున్న వివాదానికి ఆజ్యం పోసిన ప్రశ్న ఇది. వైఎస్. హయాంలో ఇప్పటివరకూ లేని మరో రాజకీయాలకు తెరతీస్తున్న ప్రశ్న ఇది.

ఇప్పటికే మంత్రి పదవినధిష్ఠించిన బొత్స సత్యనారాయణ ఈమధ్యే తమ సతీమణి బొత్స ఝాన్సీని పార్లమెంటు సభ్యురాలిగా గెలిపించుకున్నారు. ఇప్పుడు బొత్స సత్యనారాయణ తమ సోదరుడు బొత్స అప్పలనర్సయ్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా కావాలంటున్నారు. ఒకే కుటుంబానికి ఇన్ని పదవులా అని బయటి ప్రపంచం ముక్కున వేలేసుకునే లోపే మరో మంత్రి శత్రుచర్ల ఒకే కుటుంబానికి మూడు పదవులు సంప్రదాయం మంచిది కాదని చెప్పారు.

ePaper New
Participate in Discussions
RGP Properties India 040-64538883 USA (630) 631 4960
For Best Andhra Matrimonials
Play FREE games Join Now - It's Free onlinerealgames.com
టోల్ ఫ్రీ నెంబర్లు : 1-800-52 FLYUS 1-888-ATA-TANA
ముత్యాల ముగ్గులు
తారాబలం
మన ఎన్ఆర్ఐ
నేటి ప్రత్యేకం
స్వారీ చేస్తూ ఒలింపిక్స్‌కు...